నేడే చూడండి

10
N-P.



GOWTHAMI PICTURES

GANDHI NAGAR

VIJAYAWADA-3



శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్

సమర్పించు

నరసూ వారి

శ్రీ వళ్ళీకళ్యాణం

(సుబ్రహ్మణ్యస్వామి మహాత్మ్యం)

—పూర్తి పంచరంగుల చిత్రం—

తారాగణం:

పద్మిని - రాగిణి - శివాజి గణేశన్ - టి. ఆర్. మహాలింగం - చంద్రబాబు - రాజగోపాల్ - సహదేవన్ - సి. కె. సరస్వతి - బేబీ ఉష.

నేపథ్యగాయకులు

ఘంటసాల-పి. బి. శ్రీనివాస్ - మాధవపెద్ది సత్యం -
కె. అప్పారావ్ - పి. సుశీల - యస్. జానకి -
పి. కె. సరస్వతి - టి. జి. కమల.

సాంకేతిక నిపుణులు

మాటలు, పాటలు : శ్రీ శ్రీ
సంగీతం : టి. చలపతిరావు
కూర్పు : బి. కందస్వామి
ఛాయాగ్రహణం : కె. హెచ్. కపాడియా
బాబూబాయ్ ఉదాసి
కళ : గంగా
నృత్యం : పి. యస్. గోపాలకృష్ణ,
కె. ఎన్. దండాయుధపాణి,
కె. టి. తంగరాజ్, మాధవన్.
పబ్లిసిటీ : స్టుడియో కేతా
ప్రెస్ పబ్లిసిటీ : వై. వి. రావ్ (చిత్రలేఖ)
స్టుడియో : నరసూ, జయంతీ,
అరుణాచలం.

నిర్వహణ : టి. నాగేశ్వరరావు

దర్శకత్వం : టి. ఆర్. రామన్న

శ్రీవళ్ళీ కల్యాణం

కథా సంగ్రహం

సుబ్రహ్మణ్యస్వామి ఆరాధకుడు నంబి రాజు. ఒక రోజు ఆ రాజు వేటకు వెళ్ళగా - అడవిలో ఒక జింక సంరక్షణలో ఉన్న ఆడ శిశువును చూస్తాడు. అమితోత్సాహంతో ఆ పసికందును తన రాజనగరుకు తీసుకువెళ్ళి, 'వళ్ళి' అని నామకరణం చేసి, అల్లారు ముద్దుగా పెంచుతూంటాడు.

చిరు ప్రాయం నించే వళ్ళి, సుబ్రహ్మణ్య స్వామిని పూజించడం లోనే అహర్నిశలూ నిమగ్నురాలై ఉండేది. పెరిగి పెద్దదయ్యేకొద్దీ భక్తి పారవశ్యంలో ఆ ఇలవేల్పుకు తనే ఇల్లాలు కావాలని కలలు కనేది. ఇది తెలిసి నంబిరాజు మొదట విస్మయ చకితుడౌతాడు. ఆ అమాయకురాలి అజ్ఞానానికి అమితంగా

విచారిస్తాడు కూడా. పరిసరాల మార్పులతో ఆమె మనోనిశ్చయం పరివర్తన చెందుతుం దన్న ఉద్దేశ్యంతో వళ్ళిని రాజ నగరుకు దూరంగా పల్లెసీమల లోని వారి జొన్న పొలాలకు పంపడానికి నిర్ణయిస్తాడు. అలాగే తోడుగా సహోదరులను కూడా ఆమెతో పంపిస్తాడు.

చేలల మధ్య చెలికత్తెలతో ఆడుతూ పాడుతూ విహరిస్తూన్న ఆ చిన్నదానికి ఒక రోజున నారద మహర్షి తారసిల్లుతాడు. ఆమె మనోభీష్టాన్ని ఎరిగిన నారదుడు సుబ్రహ్మణ్యస్వామికి ఆమెలాంటి అపురూప సౌందర్యవతే తగిన అర్ధాంగి అనీ, ఆమె కోర్కె ఈడేరుతుందనీ వక్కాణిస్తాడు. అంతే కాదు; వెంటనే కైలాసం చేరుకొని, అక్కడ సుబ్రహ్మణ్యస్వామితో వళ్ళి అంద చందాలను

గురించి వర్ణించి, ఆమె స్వామిని వరించిందని వివరిస్తాడు కూడా.



వల్లికి తనపట్ల గల భక్తి శ్రద్ధలను పరీక్షించే నిమిత్తం సుబ్రహ్మణ్యస్వామి దివి నించి భువికి వేటగాని రూపంలో దిగి వస్తాడు. జింకను వేటాడుతూ వెళ్ళి వల్లిని కలుస్తాడు. ఆమె సౌందర్యానికి ముగ్ధుడౌతాడు. అలా వేటగాని రూపంలో ఉన్న స్వామి తనను స్పృశించబోవగా వల్లి ఎలుగెత్తి, తన తండ్రిని సోదరులనూ పిలుస్తుంది. ఆమె కేకలు విని వాళ్ళొచ్చేలోగా ఆ వేటగాడు మహావృక్ష రూపాన్ని దాలుస్తాడు. వల్లిని బలాత్కరించబోయే ప్రతివారికీ ఇలాంటి శాస్తి జరిగి తీరుతుందని భావించి, వచ్చిన వాళ్ళందరూ వెనుతిరుగుతారు.

వాళ్ళు వెళ్ళిపోగానే ఆ చెట్టు మళ్ళీ వేటగాడి రూపాన్ని ధరిస్తుంది. యథా ప్రకారం అతగాడు మళ్ళీ వెంటబడతాడు. ఐతే, యీ మారు ఆమె చెలికత్తెలు అతనికి సరైన బుద్ధి చెపుతారు.

నిరాశా, నిస్పృహలతో నిట్టూరుస్తున్న ఆ వేటగాడ్ని నారదుడు కలుసుకోగా - తానిక వళ్ళికోసం ప్రయత్నించడం వృధా ప్రయాస అంటాడు. ఆశ వీడక, ఈ మారు వృద్ధుని రూపంలో ప్రయత్నించమని నారదుడు ఒక సలహా యిచ్చి, 'నారాయణ...నారాయణ' అంటూ తన దారిన తాను వెళ్ళిపోతాడు.

పచ్చని పంట చేలను దాటుతున్న నంబి రాజు వృద్ధుని రూపంలో ఉన్న స్వామిని చూడగానే ఆయన ఏ మహానీయుడో అన్న విశ్వాసంతో తన కూడా రమ్మని తీసుకెళ్ళి,



ఆయనకు సపర్యలు చేసే బాధ్యతను వళ్ళికి అప్పగిస్తాడు.

ఆ వృద్ధుడు ఒక రోజు వళ్ళి అరచేతిని చూసి, జోస్యం చెబుతూ ఉన్నవాడల్లా - ఆమె ఒక వృద్ధుని భార్య అవుతుందని చెబుతాడు. అందుకు వళ్ళి ఛక్కున నవ్వుతుంది. అప్పుడు మాటల మధ్యలో వళ్ళికి ఏనుగంటే చాలా భయమని గుర్తిస్తాడా వృద్ధుడు.

ఆ రోజే వృద్ధుని రూపంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని నారదుడు కలుసుకుంటాడు. అన్నగారైన ఆదిగణాధిపతి, విఘ్నేశ్వరుని స్తుతించి ఆశీర్వాదము బడయకుండా కార్యరంగంలోకి దిగడమే స్వామి చేసిన పెద్ద పొరబాటని నారదుడు వివరిస్తూ, తత్ఫలి

తంగానే వళ్ళీ ప్రేమను చూరగొనడంలో విఘ్నాలు సంభవిస్తున్నాయని హెచ్చరిస్తాడు

అప్పుడా స్వామి తన అన్నగారిని స్తుతించగా, గణపతి ప్రత్యక్షమై తమ్ముని తప్పులను మన్నిస్తాడు. తర్వాత ఆదిగణపతి గజరూపాన్ని దాలుస్తాడు. ఆ మాయా గజము మదించిన దానిలా వళ్ళీని, ఆమె తోబుట్టువులను తరుముకు రాగా, భీతిల్లిన వళ్ళీ, ఆ వృద్ధుని శరణు వేడుతుంది. ఈ అవకాశం కోసమే యెదురు చూస్తూన్న ఆ వృద్ధుడు తనను వివాహం చేసుకుంటానని మాట యిస్తేగాని, రక్షించనంటాడు. గత్యంతరంలేక నిస్సహాయ స్థితిలో ఉన్న వళ్ళీ అప్పటికి 'అలాగే' అని అంగీకరించినా – ఏనుగు వెళ్ళిపోగానే 'ఊఁహూఁ' అని తల విదిలిస్తుంది.



అప్పుడా వృద్ధుడు మళ్ళీ ఏనుగును పిలిచి, వళ్ళిని కొండమీాది నుంచి కిందికి విసిరెయ్య మంటాడు. వళ్ళి భయవిహ్వాల మైంది. కాని, తన కెలాంటి కీడు సంభవించిననూ సరే - శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని తప్ప మరెవ్వరినీ వివాహం చేసుకోనని నొక్కి చెబుతుంది. ఆమె భక్తి, శ్రద్ధలను పరీక్షించ నెంచిన సుబ్రహ్మణ్యస్వామి చేతుల్లో నే కొండమీాంచి ఏనుగు విసిరేసిన వళ్ళి కొండ దిగువన రక్షింప బడుతుంది. అప్పుడు స్పృహానుంచి తేరు కున్న వళ్ళి తన ఆరాధ్యదైవాన్ని కళ్ళారా గని అమితానందభరితురాలవుతుంది. ఇంతలో వళ్ళి తండ్రి అయిన నంబిరాజు, ఆమె సోద రులు ఆమెను అన్వేషిస్తూ ఆ మార్గాన రావ

డంతో సుబ్రహ్మణ్యస్వామి అంతర్థానమై పోతాడు. అప్పుడొక అశరీరవాణి ఆకాశం నించి పలుకుతూ, సుబ్రహ్మణ్యస్వామి త్వరలోనే వళ్ళిని తప్పకుండా స్వీకరిస్తాడని అభయమిస్తుంది.

కుమార్తె విచిత్ర వైఖరికి కారణం తెలియని నంబిరాజు ఆమెను రాజనగరుకు తీసుకెళ్తాడు. అక్కడ రాజగురువు అనుదినమూ సుబ్రహ్మణ్యస్వామిని కొలువమని వళ్ళికి ఉపదేశిస్తాడు.

సదా ధ్యాన నిమగ్నురాలై ఉన్న వళ్ళి భక్తికి మెచ్చి, స్వామి ప్రసన్నుడౌతాడు. ఆమెకు మాత్రమే తన నిజ రూపంలో దర్శనమిస్తూ, ఆ కోవెలలోని మిగతా అందరికీ వృద్ధుని రూపంలోనే కనిపిస్తాడు. అందుకే

భక్తి పారవశ్యంతో సుబ్రహ్మణ్యేశ్వరుని స్తుతిస్తూ ఆ వృద్ధుని చెంతకు వెళ్లిన వళ్ళికి మతి చలించిందేమోనని నంబిరాజు, ఆయన పుత్రులు ఆందోళన చెందుతారు.



ఆమె ప్రవర్తన శృతిమించి రాగానపడుతోందని, చెరలో బంధిస్తేగాని ఆమె ఒక దారికి రాదని భావించిన నంబిరాజు ఆమెను కారాగారంలో వేయిస్తాడు. ఆ చెరసాల ద్వారాలను పగుల గొట్టి వళ్ళికి విముక్తి లభించడంకోసం సుబ్రహ్మణ్యస్వామి సహస్ర దీపకళిక సమ్మిళితమైన ఒక దేదీప్యమానమైన కాంతితో వస్తాడు. చెర విముక్తి నొందిన వళ్ళి తనకు తన స్వామి రక్షగా ఉండగా ఆయనతో బయలుదేరుతుంది.

చెరలో జరిగిన ఉదంతాన్ని ఎరిగిన నంబి రాజు ఆగ్రహావేశపూరితుడై, సుబ్రహ్మణ్య స్వామితోనే పోరుకు సంసిద్ధుడౌతాడు. శర పరంపరలు స్వామిని చుట్టుముట్టగా ఆయన ఉగ్రుడై విశ్వరూపాన్ని ధరిస్తాడు. ఆయన మహత్తర శక్తికి నంబిరాజు, అతని పరివారం నశించిపోతారు.

అప్పుడు పెద్ద ప్రళయం సంభవిస్తుంది. సమస్త లోకాలు కంపించిపోతాయి. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమ సతులతో ఏతెంచి, శాంతించమని శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని కోరుతారు. కాని, ఫలితం లేకపోతుంది.

(తర్వాత ఏమవుతుందో వెండి తెరమీద చూడండి)

పాటలు



1 పద్యం-

పాడినది : మాధవపెద్ది సత్యం

తరువులందు, సమస్తసాగరములందు
అగ్నియందు, వాయువునందు, ఆకసమ్మ
నందు, అఖిలాండకోటి బ్రహ్మాండమందు
నీవే కలవయ్యా దేవ, దివ్యావతార.

2 పద్యం- పాడినది :మాధవపెద్ది

గిరిధరములందు, తరళనిర్ఝరములందు
ఉజ్జ్వలజ్జలపాత విద్యున్మనోజ్ఞ
సృష్టి సౌందర్యమందు నిన్నేస్మరింతు
దేవ ! వళ్ళీ మనోనాధ తేన మోస్తు

3 పాట- పాడినది: యస్. జానకి & కోరస్

నాట్యకర్తె: ఓ ఓ ఓ ఓ ఓ ఓ

కోరస్: మా జాతి వీరజాతి-విలు
దాల్చు కోయజాతి-పులి
వేటలాడి తమ
ధాటి చూపగల
మేటిజాతి మాది ||మా జాతి||



నాట్యకర్తె: చంద్రకాంతి వెదజల్లెడి

కులము

కల్లలాడుటే తెలియని గుణము

మోసాలే తలపెట్టక ఎపుడూ

నీతికోసమే ప్రాణమిచ్చు ॥మా జాతి॥

తెల్వజాలవే కొండజాతియే

గౌరవమైన స్వతంత్రజాతియని

ధర్మమార్గమే దాటనిజాతి

కోరస్: సత్యం న్యాయం చాటించే ॥మా జాతి॥

కోరి ఆడుసులో కొలిడబోము

వైరిని చూస్తూ పరుగిడబోము

నాట్యకర్తె: మంచితనాన్ని పొగడక పోము

మాన్యతయే మాకున్న ధనమ్ము

మన కుల మిలపై నిలుచువరకు-నిజ

మైన శాంతి నెలకొనువరకు- మా

కోరస్: కష్టాలన్నీ తీరగా నంబి

రాజ పాదమే నమ్మి బ్రతుకు ॥మా జాతి॥

4 పాట- పాడినది: పి. కె. సరస్వతి & కోరస్

వల్లి: (సాకీ) బావయ్య వచ్చెనే - చూశావే వేషాలే

మొగం చాలైన కనుపించే విలాసం - చూడాలే



వచనం: అటు చూడే

వల్లి: వచ్చాడే బావయ్య
వానర మల్లె - పూల
పల్లకి నెక్కి - పెళ్ళిమాలిక పట్టి
॥వచ్చాడే॥

వల్లి: వీరాధి వీరుడే వేడుక చూడవే
కోరస్: ఆ - ఆ - ఆ - ఆ - ఆ - ఆ
వల్లి: వయసూ చక్కదనం - వయ్యారం చూడవే
మంచిబావే పానకం తేవే
కోరస్: తీయగ లేదటే తేనెలే చేదటే
మరియాదా ఇదియేనా- మతిపోయెనా
॥వచ్చాడే॥

వల్లి: గాత్రంలేని కపి గానం పాడేనే
కోరస్: కమ్మగ పాడెనే
వల్లి: తాళం లేని చెవి నాట్యం చేసెనే
కోరస్: అవును చేసేనే.
వల్లి: గుణమే లేని వాడు ఊళ్ళే ఏలెనే
బావయ్య యీనాడు ఏమన వచ్చెనే
కోరస్: ఏమని వచ్చెనే
వల్లి: మతిలేని వాడు



మాటల పోగే
పని యేమీ లేదేమో
చెలియల్లారా. ॥వచ్చారే॥

5 పాట— పాడినది : సుశీల&కోరస్

వల్లీ: ఆనందం - ఆనందం - ఆనంద!
- ఆనందం హోయ్

కోరస్: ఓ - ఓ - ఓ - ఓ - ఓ - ఓ
హోయ్-హోయ్-హోయ్-హోయ్-

వల్లీ: చిన్ని చిన్ని గువ్వలారా
చిన్నారి పిట్టలారా
జొన్నపైరులకేసి రావేలా
అందంగా పెరిగి - ఆ
నందంగా ఒరిగి - మా
జొన్నచేలు ఊగేనే
ఆనందం - ఆనందం - ఆనందం

కోరస్: హోయ్ - హోయ్ - హోయ్ ॥చిన్ని చిన్ని॥

గిల్లి: కొంల్లగొట్టి తినదలచే పరిగెలారా

కోరస్: కొల్లగొట్టి తినదలచే పరిగెలారా - ఆహా
కొంచెమైన భయమన్నది మీకు లేదా

గిల్లి: గుంపులు గుంపులుగా వచ్చి



దుమ్ము రేపి పోతే - వడి
సెల పస చూపెడతా
వళ్ళి: పండించిన మా పంటలు
గుడిలోని స్వాములకే
దండుగ మీ ఆర్భాటం
రావలదీ ఛాయలకే
కోరస్: హోయ్ - హోయ్ - హోయ్ ॥చిన్ని చిన్ని॥
గిల్లి: రంగు రంగుల రామచిలుక
తొంగి తొంగి చూడకే
కోరస్: చెంగునవాలే గోరువంకా - యీ
చేనంతా నీదటే
సిగ్గూ బిడియం లేదటే
గిల్లి: తారాజువ్వలాంటి గువ్వ
గారాలింక ఏలనే
ఈ రాయే నీకు చాలునే
వళ్ళి: ఆజ్ఞ మీరి యిటు రానేలా
ఆశమీరి చెడిపోనేలా
కోరస్: చీటికి మాటికి వచ్చారంటే
చచ్చిపోతారంతే
వళ్ళి: దుడుకు తనపు బుద్ధి మానండి



కోరస్: హోయ్-హోయ్ - హోయ్

॥చిన్ని చిన్ని॥

6 పాట- పాడినది: ఘంటసాల

నారద: కొనియాడవే మదిని లలనా-నీకు
అనువైన మన్మథుని ప్రియమార
॥కొనియాడవే॥

దరి జేరి సుఖము కనరాదా
డెందమే - అలంకరించు పతితోడ ముద
మారగా

నిను కోరినాడే - నీ వాడే షణ్ముఖుడే
పంతమిది యేల - చింత విడు బాల
పరమ శివ ప్రియ సుతుని ॥కొనియాడవే॥

జగముల కావగ నిలిచెనుగా
అతడే - శరవణభవుడని తెలియవుగా
గిరి సుత పార్వతి మానస మలరగ
షణ్ముఖ మూర్తియై వెలసెనుగా
సన్మతిని బాలా, షణ్ముఖుని లీల
తెలిసికొని ముదము గని ॥కొనియాడవే॥

శత్రువుగా చూచి చతుర్ముఖ బ్రహ్మను
కారాగృహమున బంధించె

శూలము చేదాల్చి, గురువరుడై నిలచి
ఉపదేశ మొనరించె జనకునకే
అతడు నీవాడె పరిణయమునాడే
సమ్మదమె పొందెదవె ॥కొనియాడవే॥



7 పాట– పాడినది: ఘంటసాల & కోరస్

నారద: సమ్మతి కోరితిరా
సమ్మతి కోరితిరా – నిన్ సమ్మతిచేసెదరా –
షణ్ముఖా! ॥సమ్మతి॥
జన్మ తరించెనయా – ఆ – ఆ – ఆ –
జన్మ తరించెనయా – పాలనచేయవె అమృత
మయా షణ్ముఖా ॥సమ్మతి॥
నిను వేడితిరా స్వామీ – షణ్ముఖా
నాలో నిలిచిన జ్యోతివిరా – స్వామీ
స్వామీ మరుపేలా మందిర ద్వారము తెరువు
మయా షణ్ముఖా – షణ్ముఖా – షణ్ముఖా
కోరస్: జయ జయ దీనమందారా
స్త్రీలు: భక్త జనముల కాచేటి జగదేకవీరా
జాలము చేసెదవేల – వేగ
దరిశనమీయవె గౌరి కుమారా ॥జయ జయ॥



నిను నమ్మియున్నాము కాదా - నీవు
కనిపించి కాపాడి కరుణించరాదా
వినరా ఓ దేవాది దేవా - నిన్ను
వేనోళ్ల కొనియాడ దయజూపరాదా ॥జయ॥
నారద: మోహన మూర్తివిరా-నిను గన
ముచ్చట పడితిరా - స్వామీ
నాదము పొంగెనురా - మురిసీ
నా మది పాడెను
అద్భుత తేజముతో వెలిగే
ఆనంద జ్యోతివిరా - స్వామీ
భక్త జనావళికే - షణ్ముఖా
ముక్తి ప్రదాతవురా
కోరస్: ఎంతో విచిత్రమురా - నీ లీల
స్త్రీలు: ఏమని పాడేమురా ॥ఎంతో॥
పురుషులు: షణ్ముఖా
కోరస్: ఈశ్వరుని పుత్రుడవు - ఎల్లరికి మిత్రుడవు
వినుత చరిత్రుడవు-విజ్ఞాన నేత్రుడవు ॥ఎంతో॥
చాల మెచ్చి చేరవచ్చి - అడిగిన వరములిచ్చి
ఆదరాన చూడవేల ఆశ్రయమ్మొసంగ వేల
పాలూ ఫలములిచ్చి - ఓ దేవ నిను
పలుమారు వేడేమురా



పురు : షణ్ముఖా
కోరస్: పాలనమ్ము చేయుమయ్య-
ఏలనింక జాలమయ్య
ప్రార్థనమ్ము నాలకించి -
భక్తజనుల కావుమయ్య ॥ఎంతో॥
పురు: కో: షణ్ముఖా! షణ్ముఖా!
షణ్ముఖా!
స్త్రీలు : ద్వారము తీయుమయా - షణ్ముఖా
కోరస్ : దర్శన మీయుమయా
పురు : షణ్ముఖా
స్త్రీలు : దీనుల పాలించవా - ఓ దేవా
మా మొర లాలించవా
పురు : షణ్ముఖా
స్త్రీలు : అష్టదిక్పాలకులు - పొగిడే
అద్భుత శక్తివిరా
పురు : దేవా
స్త్రీలు : దుష్ట జనావళినే వధింపగ
శూలాగ్ర మెత్తావులే
ు : షణ్ముఖా
స్త్రీలు : శిష్టప్రజావళిని దయతో
కాపాడు స్వామివిలే



పురు : దేవా

స్త్రీలు: మనలేము నిను చూడకా-జాగేల

మయూర వాహనుడా

పురు : షణ్ముఖా

8 పాట-

పాడినది :

పి. కె. సరస్వతి & కోరస్

కోరస్:మరదలుకోసం వచ్చారే బావయ్యగారు

మరదలుకోసం వచ్చారే మావయ్యగారు

ఒక మాయలేడిని పట్టారే మావయ్యగారు

॥మరదలు॥

1 వ పిల్ల: పిల్లిని పట్టే కుక్కకుమల్లే మొరిగాడే

2 వ పిల్ల: పిల్లను చూచి పిచ్చివానివలె పేలాడే

కోరస్: అయ్యో పేలాడే

3 వ పిల్ల: విల్లుపట్టి మా ఎదుటే పల్కరించాడే

కోరస్: వీరుడే సుమా శూరుడే సుమా

విల్లుజారగా పళ్ళురాలెనే ॥మరదలు॥

గిల్లి : అయ్యో బావ వచ్చాడే-ఒట్టి

గప్పాలెన్నో కొట్టాడే ॥అయ్యో బావ॥

ఏమో యితడు చిత్తయి యిలా నిల్చాడే



చాలు పదవె యితని వదలి కదలవేలనే
ఇప్పుడు అయ్యోకుయ్యోమంటు ఇతడు
ఏలనిలచెనే
కన్నెపిల్లల పాటవిని మతిచలించెనే
దారి విడిచి మదంపట్టి
గోలపెట్టే ఏనుగువలె ॥అయ్యో బావ॥

9 పాట-

పాడినది : పి.బి. శ్రీనివాస్ & టి. జి. కమల

వేటగాడు: ఆనందకరమైన ఈనాడే శుభలీల కలసితిమే
ఈనందనమ్ములో అప్సరసవలె నీవు నిలచితివే
ఆ చందమామనే అందములో పోలుదువే

వచనం: అందుకే
వేటగాడు: ఇంత సింగారమా
వళ్ళి: ఓహో
వేటగాడు : చిన్ని హరిణమా
వళ్ళి : అలాగా
వేటగాడు: ఓ మందారమా
ఓ మందారమా ఇది సింగారమా బంగారమా
తీయనిపరువం తేలియాడ ఓ మందారమా
కమ్మని కలలో రమణిపిలుపుల నే విన్నాను
నా మది వెలసిన మందారమా



ఈ నీముందె నిలచితి మనసార నిను
నేను వలచితి
విరి కన్యవే - ప్రేమించవే-కనికరించవే -
రాణివే-జాణవే నీవు మందారమా
రావే మానిని నీవలపే నవజీవన మోసం
గును వసంతమై
నీవే నా హృదయసీమ వెలసి,
నింపుము చందన పరిమళమే
తళ తళ తళ పసిడి మెరుంగు
హురంగుల రంగుల కురంగమా
చినదానా ఆ ఆ ఆ
చినదానా నను నమ్మిన దానా
మరులు కొనినానె మనసు పడినానె
మాటలవి యేల రావె ప్రియురాల
అనుదినము సరాగాల వినోదాల
డోలికల మాలికల
తేలుదము సోలెదము మందారమా
వాస్తవమో! ముగ్ధభావనమే.

10 పాట- పాడినది: కొమ్మినేని అప్పారావు

నాగలి: అయ్యో బావ వచ్చావా - అరె



అలాపోయి నిల్చావా
అందంగా ఒక్క తన్ను తిన్నావా
॥అయ్యో॥

చాచి కొట్టినంతలోనే
చెంప పగిలెనూ-అరె ఏవాయ్ బావాయ్
ఏవాయ్ బావాయ్ నీకిలాంటి విందు
జరిగెనూ

పిడుగువంటి దెబ్బ తగిలి
నడుం విరిగినే
ఊరు తెలియక
పేరు తెలియక
దారి తెలియక వచ్చావేమో ॥అయ్యో॥

11 పాట- పాడినది: ఎస్. జానకి.

వల్లి: పారుబోతు పరిగెలారా
మదం పట్టిన గువ్వలారా
కనుగానని కాకులారా
కదలండోయ్ చిలకలారా
హోయ్ - హోయ్ - హోయ్

12 పాట- పాడినది: పి. బి. శ్రీనివాస్

వేటగాడు : హాయి గూర్చు బాల
అనురాగ గాన లోల



అలరారు కుసుమ మాల
రావే రాగమయీ ॥అనురాగ॥
హాయిగూర్చు బాల
నా రాణి అలివేణి చాలా ॥హాయి॥
ఉల్లాసమాయే
ఓ చిన్నదానా
హృదయావేదన తీర కోరి వచ్చానే
మదిలోన నిన్నె నిల్పినానే నా
మనసార నిన్నె తలచినానే
అందాల లోకం నిజమే కాదా మన
అందాల లోకం నిజమే కాదా
దయలేదా నా మీదా
ఇదియేనా మీ మరియాదా
హాయిగూర్చు బాల
నా రాణి అలివేణి చాల ॥హాయిగూర్చు॥

13 పాట- పాడినది: పి. బి. శ్రీనివాస్

వృద్ధుడు : తామరాకుపై నీటి బిందువై
తనరు బ్రతుకు శాశ్వతమా ॥తామరాకు॥
మట్టి బొమ్మలీ మానవాళి కథ
మాయలీల యిది నిజమా
మంట గలియు ఈ మట్టి దేహమే



మాయలీల యిది నిజమా ॥తామరాకు॥

వచనం: హు! హు! తండ్రీ షణ్ముఖా

పాట: ఆశలేని యీ బ్రతుకు

వసనం: హు! హు! ఏం బ్రతుకురా యిది

పాట: ఆశలేని ఈ బ్రతుకు - మోహ
పాశమ్ములనే వెతుకు
అంతములేని యీ విచిత్రమే
ఆ సదాశివుని మహిమే ॥తామరాకు॥

14 పాట— పాడినది: పి. బి. శ్రీనివాస్

వృద్ధుడు: దాహం తగ్గింది
దాహం తగ్గింది సత్యమే కాని
మోహం తీరదేమి చోద్యమో - నా
॥దాహం॥
సాహస మేలనే రత్నమా - రత్నమా
జాతి రత్నమా
సాహసమేలనే కురంగమా - నీకు
సరియైన జత ఈ సింగమే ॥దాహం॥

15 పాట— పాడినది: యస్. జానకి

వల్లి: తగ్గాలి తగ్గాలి
తగ్గాలి తగ్గాలి తాతయ్యా - మీకు



స్వాముల వేషము చాలయ్యా ॥తగ్గాలి॥
సల్లాప కళలన్నీ కలవయ్యా - పిల్ల
కన్పడితే కొంచెం వణుకయ్యా ॥తగ్గాలి॥

16 పద్యం- పాడినది: పి. బి. శ్రీనివాస్

వృద్ధుడు : విఘ్ననాయకా
విలంబము చేయక రావే
సాయమున్ చేయగ
ప్రార్థింతుగదోయి ప్రేయసిగా వళ్ళిని
నా కొసంగుమయ్య గణేశా
చేతులు మోడ్చి నే నిపుడె దీనముగా
శరణు వేడితినో దేవా
నా దోషాలను నేడే క్షమియించి
వేగ దయబూన వేలన్
అన్నా - అన్నా

17 పాట- పాడినది: యస్. జానకి

వళ్ళి : కారుదున్న గొడుగు నీడ, కందిరీగ మేలమాడ
నేల విడిచి సాముచేసి తాళికట్ట వచ్చితివా
ఏడిపించా నిన్నేడిపించా - నీకు
నా మీద మనసేల తాతా ॥ఏడిపించా॥



నీవు కట్టింది చింకిపాతా -
నిను చూస్తేనే నాకు రోతా
వెళ్ళేడ వచ్చినావు
అల్లాడిపోయినావు
ఏం చేస్తావు నుదుటి రాత ॥ఏడిపించా॥

18 పాట-

పాడినది : పి. బి. శ్రీనివాస్

వృద్ధుడు : ఎంత ధైర్యం - ఎంత ధైర్యం
ఏనుగును చూడగానే
ఆరడుగుల దూర మేగి
ఆహా ! మా దగ్గరకే వచ్చితివా
ఏడిపించా నిన్నేడిపించా - నాకు
నీ మీద మనసాయె పిల్లా
కుప్పిగంతు లేలనే వళ్ళీ - వా
దింతు వేలనే వళ్ళీ ॥ఏడిపించా॥
వయ్యారం చూడగా
ఉల్లాస మాయెగా
జరిగేనులే యింక పెళ్ళి ॥ఏడిపించా॥

19 పాట- పాడినది: పి. సుశీల & కోరస్

కోరస్ : ఓం శరవణ భవ - ఓం శరవణ భవ



వల్లి : షణ్ముఖా! శక్తిమయ వీర
కన్నీరే కాంచనే లేవో - ఓ ప్రభూ
దయరాదో - జాలిలేదో - కరుణానిధీ
ఓ షణ్ముఖా! పల్కరాదో
నిన్నె కోరితిరా ఆశలే నీపై
నిల్పితిరా ఓ దేవా! షణ్ముఖా
ఏలనో బ్రతుకింత భారమై పోయె
జాలి మదిన్ కనవేమో! షణ్ముఖా
అనయము నిను వేడ కనబడనే లేవో
దయతో కావగ రావో
ప్రజల పీడించు ప్రబల దానవుల
పరిమార్చినట్టి దేవా
మయూర వాహన మనోమోహన
మహిమ జూపించలేవా
కోయ జాతి కొరత తీర్చుమయ్యా
కొలువు లందుమయ్యా
గురువరాయంటి వరము లిమ్మంటి
కరుణ దాల్చుమయ్యా
రూపము శిలరీతి మారిననూ
హృదయము శిలరీతి మారునొకో



పరువము కల నాతి వేడినను -నీ
హృదయము శిలరీతి మారునోకో
వినరాదా మొర వినరాదా
దేవా - దేవా - దేవా

20 పద్యం- పాడినది: ఎస్. జానకి

వళ్ళి: ఇంతటి దైవమై అభయ మీయవో
మాకిక భావి శూన్యమో
భ్రాంత జనాళి నింత భయ భావన
ముంచు టిదేమి న్యాయమో
సంతత విశ్వశాంతి సుఖసాధన
మెన్నటికైన కల్గునో
సుంతయు జాలిలేదో దయజూడవె
వీడవె విశ్వరూపమున్

21 పాట- పాడినది : ఘంటసాల & కోరస్

నారద: జ్ఞానఫలమే
జ్ఞానఫలమే-విజ్ఞానఫలమే ॥జ్ఞాన॥
నా మదిన్ పొంగుకాదా-రేలుపగలు
జ్ఞానఫలమే



కోరస్: ఓం శరవణభవా

నారద: షణ్ముఖా సుధా హృదయా

కోరస్: షణ్ముఖా సుధా హృదయా

నారద: హాయిగ వళ్ళితో,
కుంజరితో కలసి
దరిశనమిచ్చితివా దేవా

కోరస్: షణ్ముఖా ! సుధా హృదయా

నారద: నినె నమ్మియున్నాను
నిజదైవమై నీవు
సకలసంపదలిచ్చి
దయగను మా దేవ

కోరస్: షణ్ముఖా ! సుధా హృదయా

డిస్ట్రిబ్యూటర్స్:

ఆంధ్ర: గౌతమి పిక్చర్స్ - విజయవాడ

సీడెడ్: భాస్కర్ పిక్చర్స్ - గుంతకల్

నైజాం: వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
సికిందరాబా

ముద్రణ: క్రాంతి ప్రెస్, 12-ఫ్రాన్సిస్ జోసెఫ్ వీధి
మద్రాస్-1.



నేడే చూడండి

10 N-P.

